# స్వర్ణయుగము

ఆధ్యాత్మిక సామాజిక మాసపత్రిక



నూతన భారతదేశాన్ని తలెత్తనివ్వండి!

నాగలి చేతబట్టిన రైతుల గుడిసెల నుండి,
బెస్తలు, చర్మకారుల గుడిసెల నుండి
వీధులు చిమ్మేవారి గుడిసెల నుండి
నవీన భారతం ఉద్భవించునుగాక!

కిరాణా దుకాణం నుండి,
కాయగూరల సంతల నుండి,
అట్లు అమ్ముకునేవాని పెనం నుండి
నూతన భారతం ఉద్భవించునుగాక!

కర్మాగారాల నుండి, విపణి వీధుల నుండి,
తోటల నుండి, అడవుల నుండి,
మైదానాల నుండి, పర్వతాల నుండి
నూతన భారతం ఉత్పన్నం చెందునుగాక!

--- స్వామి వివేకానంద

శ్రీ పార్థివ నామ సంవత్సరం - మాఘ అమావాస్య సమర్పణ

( జనవరి - ఫిబ్రవరి 2006 )

2

## విషయ సూచిక


1. రోగరహిత, వృద్ధాప్యరహిత, మృత్యురహిత జీవితానికి నాంధీ ప్రస్తావన — 4
2. కార్యరంగంలో ఉన్న దైవీశక్తులు — 19
3. నిత్యజీవితంలో తులసి — 21
4. మాస్టరుగారి ఆడియో సీడీల వివరాలు — 23


## కృతజ్ఞతలు


- పత్రికకు తొలి చందాలు అందించిన శ్రీ కె. రామకృష్ణ, చోడిమెళ్ళ వారికి, శ్రీమతి జి. జయప్రద, శ్రీమతి పి. సంధ్య, హైదరాబాద్ వారికి,
- -- పత్రికకు రూ. 6,200/- లు విరాళంగా అందించిన శ్రీ సాగిరాజు సత్యనారాయణరాజు, భీమవరం వారికి,
- -- రూ. 1,116/- విరాళంగా అందించిన శ్రీ పునుకొల్లు పాపయ్య, వెంట్రప్రగడ వారికి,
- -- తొలి ప్రవాసాంధ్రుల చందాను కట్టించిన శ్రీమతి కె. భానుమతి, హైదరాబాద్ వారికి,
- -- ఈ నెలలో ఎక్కువ మంది చందాదారులను చేర్పించిన శ్రీమతి ఎల్. రాజ్యలక్ష్మిగార్కి, శ్రీ జి. మణికుమార్, రేపల్లె వారికి, శ్రీమతి కె. తేజశ్రీ, శ్రీమతి ఎ. శ్రీలక్ష్మి, హైదరాబాద్ వారికి, శ్రీ శివన్నారాయణ, వెంట్రప్రగడ వారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు.

గురు సీతారాం



సంపుటి - 1 సంచిక - 2

స్వర్ణయుగము

సంవత్సర చందా : రూ.



చందా పంపించవలసిన చిరునామా :

పి. సీతారాముడు,
19-3-13, యర్రగోపువారి వీధి,
భీమవరం - 534 201, ప.గో. జిల్లా.
ఫోన్ నెం. : 08816 - 234615



Printed and Published by P. Sita Ramudu and Printed at Bhavana Offset Printers, Vijayawada and Published at 50, Venugopala Nagar, Guntur - 4, A.P. Editor : P. Sita Ramudu

Admn Office : 19-3-19, S.P. Road, Bhimavaram - 1

ఓం సాయి వేంకటేశ శ్రీరాం ఓం

పాఠకులకు నమస్కారం!

ఈ పత్రికలో ఇవ్వబడిన 13.2.06 నాటి ఉపన్యాసంలో మాస్టరుగారు స్పష్టంగా తెలియజేసింది ఏమిటంటే, 2011 నాటికి భారతదేశం ఆర్థికంగా అగ్రరాజ్యం అవు తుంది అని. సూక్ష్మ జగత్తులో ఇప్పటికే అది జరిగిపోయింది అని, వాస్తవరూపం దాల్చటా నికి నాలుగేళ్ళు పట్టవచ్చునని తెలిపారు.

భారతదేశం ఆర్థికంగా అగ్రరాజ్యం అవుతుంది అంటే, అది తన చిర పురాతన, నిత్య నూతన భారతీయ ఆలోచనా విధానం వల్లనే పూర్వ వైభవాన్ని నిలబెట్టుకుంటుంది తప్ప ఈనాటి విదేశీ ఆర్థిక విధానాలు వల్ల కాదు అని నేను భావిస్తున్నాను.

ఒకప్పుడు ప్రజలకు ఉపయోగపడే వస్తువులను మాత్రమే తయారు చేసేవారు. వాళ్ళకి మాత్రమే గౌరవం లభించేది. ప్రజల బలహీనతలను, వ్యసనాలను సొమ్ము చేసు కునేవారిని హీనంగా చూసేవారు.

సంపద యొక్క, వస్తువుల యొక్క దుర్వినియోగాన్ని అంగీకరించేవారు కాదు. ఆడంబరాలను ప్రోత్సహించేవారు కాదు. ధన వంతులు సైతం నిరాడంబరంగా బ్రతకటం వల్ల మధ్య తరగతి, బడుగు వర్గాలు వారిని అనుకరించేవి.

రేపు ఏదో వచ్చేస్తుందని ఆశపడక, ఈ రోజు ఉన్న దానితో తృప్తిగా బ్రతికేవారు. ఉమ్మడి కుటుంబాలు కావటం వల్ల ఒకే వస్తువు అనేక మందికి ఉపయోగపడేది.

వస్తు వినియోగం తక్కువగా ఉండి, పొదుపుగా బ్రతకటం వల్ల వాళ్ళ దగ్గర ఉన్న ధనానికి కొనుగోలు శక్తి ఎక్కువగా ఉండేది.

అలంకరణ సామాగ్రియైనా, ఆహార పదార్థాలు అయినా ఆరోగ్యమే ప్రధానంగా ఉండేది. ఆరోగ్యానికి వ్యతిరేకంగా ఉండే వినోదాన్ని అంగీకరించేవారు కాదు.

మన పూర్వీకులు అడుగుతీసి అడుగు వేస్తే రెండు విషయాల్ని గమనించేవారు. అవి 1. ఆరోగ్యము, 2. పొదుపు. ఈ రెండూ ఉంటేనే ఏ వృత్తిని అయినా, ఏ వస్తువుని అయినా అంగీకరించేవారు.

ధనాన్ని తమ స్వంతానికి ఖర్చుపెట్టే వారు కాదు. ధనాన్ని విత్తనాలుగా అందరికీ మేలు చేసే రంగాల్లో నాటి, ఆ ఫలాలతో తాము శ్రీమంతులై, తమ పేర్ల ముందు శ్రీ, శ్రీమతి అనే బిరుదులు తగిలించుకునేవారు.

మరలా ఆ రోజులు వచ్చునుగాక!

గురు సీతారాం

# రోగరహిత, వృద్ధాప్యరహిత, మృత్యురహిత జీవితానికి నాంధీ ప్రస్తావన



13.2.06 న అమరావతి దగ్గరగా ఉన్న లింగాపురం గ్రామంలో జరిగిన యజ్ఞం సందర్భంగా మాస్టరుగారు ఇచ్చిన సందేశం

ఆధ్యాత్మిక విద్యలో రాబోయే 4, 5 సంవత్సరాలలో భారతదేశం, ఆ తరవాత మానవజాతి ఏం చేయబోతోన్నదో నేను మీకు ముందే చెప్పేస్తున్నాను. ఇప్పుడు నేను చెప్పే మాటలు చాలా జాగ్రత్తగా వినండి.

✻ ఈ మాటలు విన్నటువంటి మీలో చాలా మందికి రాబోయే 5 సంవత్సరాలలో, మీ కుటుంబాలలో, మీ వ్యక్తిగత జీవితాలలో మీరు ఊహించలేనటువంటి మార్పులు వస్తాయి.

మీరు వచ్చి చూసి పోవటానికి ఇది మామూలు సభ కాదు.

✻ ఇది ఒక ఆధ్యాత్మిక శక్తిని మీలో దింపటానికి నేను చేసే ప్రయత్నము.

☝ మీ వల్ల మీరు చాలా గొప్పవాళ్ళు అవరు.

-- గురువు యొక్క అనుగ్రహం వల్ల గొప్పవాళ్ళు అవుతారు.
అది ఎప్పుడూ గుర్తుంచుకోండి.

❀ ఏ కారణం వల్లో ప్రకృతి అమరావతిని ఎన్నుకుంది.

ఎన్నుకుంది కనుక నా స్నేహితులతో "మీరు అమరావతిలో కాలచక్ర పూజ అయి పోయిన 40 రోజుల లోపల ఒక కార్య క్రమం పెట్టండి" అని చెప్పాను.

దానికి కారణం, మీ జీవితాలలో రాబోయే మార్పులు చెప్తాన్నేను. కానీ విన్నంత మాత్రాన ఆ మార్పులు మీలో రావు.

**ఏం చేయాల్సి వస్తుంది మీరు,**

విన్న తరవాత దానికి తగినటువంటి ప్రయత్నాలు మీరు చేయాలి.

కాలేజీలో జాయినయిపోయినంత మాత్రాన మీకు డిగ్రీలు రావు. కాలేజీలో జాయినయితే ఒకటి గ్యారంటీ ఏమిటంటే, మీరు కనుక తీవ్రమైన ప్రయత్నం చేస్తే జీవితంలో చాలా ముందుకు వెళ్ళిపోతారు.

చాలా జాగ్రత్తగా ఇప్పుడు చెప్పే మాట వినండి.

❀ మీలో చాలా మంది రాబోయే ఐదు సంవత్సరాలలో కోటీశ్వరులు కావచ్చు.

అది మీకు తెలపటానికి వచ్చాను. అందుకని అందర్నీ మాట్లాడకుండా కూర్చుని వినండి అని చెప్తున్నాను.

వినకపోతే? అవకాశాన్ని కోల్పోతారు. విన్నా చెయ్యకపోతే అవకాశాన్ని కోల్పోతారు.

కానీ ఇక్కడ కూర్చున్నటువంటి మీరు, మీ ద్వారా ఈ మాటలు విన్న వ్యక్తులు కచ్చి తంగా ఒక మాట మాత్రం అనలేరు, "మాకు తెలియలేదు. అందువల్ల అవకాశాన్ని కోల్పో యాం" అనే మాట ఇంక మీరు అనలేరు.

❀ చాలా స్పష్టంగా, ఓపెన్‌గా హిమాల యాలలోంచి వచ్చిన సందేశాన్ని వాళ్ళు చెప్పమన్నారు కనుక నేను చెప్తున్నాను.

-- ఆచరిస్తే కచ్చితంగా మీలో చాలా మంది కోటీశ్వరులు అవుతారు.

**ఎందువల్ల అంటే,**

❀ రాబోయే 4 సంవత్సరాలలో భారత దేశం ఆర్థికంగా ప్రపంచంలో అందరి కంటే ముందు ఉంటుంది.

అది మాత్రం గ్యారంటీగా జరుగుతుంది.

-- కానీ అది మీ ప్రయత్నాల వల్ల జరుగు తుందా, జరగదా అన్నదే ప్రశ్న.

చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి. మీకు చెప్పానంటే, మీకు ఉన్న అవకాశం గురించి చెప్తున్నాను తప్ప మీరు ఇది చేస్తారా, చెయ్యరా అన్నది మళ్ళా మీ చేతుల్లోనే ఉంది. ఉత్తినే మాత్రం గొప్ప స్థితికి వెళ్ళలేరు.

❀ ఇవాళ మీరు డేట్ వేసుకోండి,

-- కచ్చితంగా 2011 వ సంవత్సరం, సెప్టెంబరు 11 వ తారీఖున ఇవాళ నేను చెప్పిన మాటలు ప్రపంచం అంతటా

విస్తరించి అందరూ చెప్పుకుంటారు. "భారతదేశము ఆర్థికంగా అందరికంటే ముందు ఉన్నది."

❋ ఈనాడు మనం డబ్బు కోసం ఎలాగైతే విదేశాలకు వెళుతున్నామో, రాబోయే రోజులలో వాళ్ళు మన దగ్గరకి వచ్చే పరిస్థితి ఏర్పడుతున్నది.

కానీ భారతదేశానికి స్వాతంత్ర్యం వస్తుంది అని 1905 ఆ ప్రాంతాలలోనే శ్రీ అరవిందో అనే మహానుభావుడు జైల్లో ఉన్నప్పుడు శ్రీకృష్ణుడు అతనికి దర్శనం ఇచ్చి, "మీ ప్రయత్నాల వల్ల భారతదేశానికి స్వాతంత్ర్యం ఏం వస్తుందయ్యా! నేను భారతదేశానికి స్వాతంత్ర్యము ఇచ్చేశాను."

పాస్ట్ టెన్స్‌లో చెప్పాడు.

**ఎప్పుడు చెప్పాడంటే,**

1905లో.

అది చెప్పిన తర్వాత ఆయన, మిగతా మహానుభావులు ఈ విషయము కొంత మందికి చెప్తే, వాళ్ళు మిగతా వాళ్ళకి చెప్తే, భారత దేశానికి స్వాతంత్ర్యం రావటానికి సుమారు 40 సంవత్సరాలు పట్టింది.

❋ కానీ స్వాతంత్ర్యం అప్పుడే వచ్చేసింది. మానవ ప్రయత్నం చెయ్యటానికి 40 సంవత్సరాలు పట్టింది.

ఎందువల్ల అంటే, అప్పుడు ఈనాడు ఉన్నటువంటి కమ్యూనికేషన్ వ్యవస్థ లేదు. మొబైల్స్, ఈమెయిల్స్ లేవు, కంప్యూటర్ లేదు, ఈ ట్రాన్స్‌పోర్ట్ సిస్టమ్ లేదు. ఈ ఏరోప్లేన్స్ లేవు.

మరి ఇంత వ్యవస్థ ఉన్నప్పుడు 40 సంవత్సరాలు పట్టదు.

**ఎంత పట్టాలి?**

4 సంవత్సరాలు పట్టాలి.

కానీ విన్నవాళ్ళు అందరూ దీన్ని ఆచరిస్తారా, ఆచరించరా? నాకు తెలియదు.

హిమాలయాలలో ఉన్నటువంటి ఆ గురువులు, "ఈ విషయము భారతీయులకి తెలియకపోవటము చాలా శోచనీయము. భారతీయులకి సంస్కారాలు ఉన్నాయి. ఈ విషయము వాళ్ళకి స్పష్టంగా చెప్పటానికి చాలా మంది మొహమాటపడుతున్నారు. నువ్వు కూడా మొహమాటపడతావా?" అని రెండేళ్ళ క్రిందట వాళ్ళు నన్ను డార్జిలింగ్‌లో అడిగారు. "చెప్పమంటే చెప్తాను, నాకేమిటి మొహమాటం! మీరు కదా చూసుకోవలసింది" అన్నాను. సరే అప్పట్నుంచి చెప్పటానికి ట్రై చేస్తున్నాను.

అంచేత మొట్టమొదటి విషయం మీరు గుర్తుంచుకోవలసింది ఏమిటంటే,

❋ భారతదేశము ఆర్థికరంగంలో అందరికంటే ముందు ఉంటుంది.

**రెండవది,**

- భారతదేశం విద్యావిధానంలో అందరి కంటే ముందు ఉంటుంది.

ఇది చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి.

**ఎంచేత?**

- ఇప్పుడు చెప్పబడుతోన్నది విద్య కానే కాదది. అడుక్కు తినే విద్య అని మా గురువులు చెప్తూవుంటారు దాన్ని.

మీకు కోపం రావచ్చు. నాకూ కోపం వచ్చింది ఆ మాట అన్నప్పుడు.

**ఎందుకంటే,**

మరి నేను నేర్పే విద్య కూడా అడుక్కుతినే విద్యేగా! నేను బయో కెమిస్ట్రీలో ప్రొఫెసర్‌గా పనిచేసేవాడిని. పి.జీ. క్లాసెస్‌కి బయోకెమిస్ట్రీ చెప్పేవాడిని. నేను చెప్పే విద్య కూడా అడుక్కుతినే విద్య అనేకదా అన్నారు ఆ గురువులు. అంచేత మనస్సుకి కొంచెం నచ్చలేదు వాళ్ళు చెప్పింది. కానీ వాళ్ళు వివరణ ఇచ్చాక అర్థమయింది.

"ఏమయ్యా, మీ పిల్లల్ని నువ్వు ఇంజనీరింగ్ చేయిస్తావు, డాక్టర్ను చేయించాక, మళ్ళా మీరు మా దగ్గరకే వచ్చి మాస్టారు వీళ్ళకి ఉద్యోగం వచ్చేటట్టు చేయండి అని అడుగుతారు. అంటే ఎవడో ఉద్యోగం ఇస్తే తప్ప మీ చదువుకి విలువ లేదు.

అంచేత నువ్వు ఎంత గొప్ప చదువు చదువుకున్నా నీ చదువుకి విలువ కట్టి నీ చేత ఊడిగం చేయించుకుంటే నీకు జీతం ఇచ్చేటటువంటి చదువు, అడుక్కుతినే చదువు కాక దాన్ని ఏమంటారు?"

అదీ వాళ్ళు అడిగింది. మీరు ఏమంటారో నాకు తెలియదు. నాకు మాత్రం అది కరెక్టే అనిపించింది.

**ఇంకొకటి ఏం అడిగారు వాళ్ళు నన్ను**

"ఎం.బి.ఏ.లు చదువుతున్నారు, బిజినెస్ మానేజ్‌మెంట్ కోర్సులు చదివి ఉద్యోగాలు కావాలంటున్నారు. ఏం బిజినెస్ మేనేజ్‌మెంట్ వీళ్ళు చేస్తున్నారయ్యా? ఏం చేతొచ్చు అసలు?"

**ఇంకొక తమాషా ఏమిటి,**

నా జీవితంలో నేను చాలా మందిని చూశాను, ఒక కోటీ 25 లక్షల రూపాయలు సంవత్సరానికి ఇన్‌కమ్‌టాక్స్ కట్టే అతను ఒకతను నాకు బాగా దగ్గర. అతను టాక్స్ ఎంత కడుతున్నాడో అర్థమయిందా, ఒక కోటీ 25 లక్షలు. అంటే టాక్స్ అంత కడుతున్నాడు అంటే ఇంకా అసలు ఎంత సంపాదిస్తున్నాడో ఊహించుకోండి. సంపాదించింది అంతా చూపించడుకదా! అతను ఐదవ క్లాసు మాత్రమే చదివాడు. 5 కంపెనీలు ఉన్నాయి.

నా దగ్గరకి చాలా మంది ఈ పోస్ట్ గ్రాడ్యుయేట్స్, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్సూ వచ్చి

"మాస్టారూ ఆయన మీకు తెలుసుకదా! కాస్త ఉద్యోగం ఇప్పించండి."

ఆయన ఐదవ క్లాసు చదివాడు. వీళ్ళు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ఎంబియేలు.

*అప్పుడు నాకు అర్థమైపోయింది,*

- ❀ ఈ విద్య అడుక్కుతినే విద్యే!
- -- ఇంకొకడు ఎవడో నీకు సహాయం చేస్తే తప్ప నువ్వు తిండి కూడా తినలేవు!
- ☝ కానీ నేను చెప్పబోతోన్నటువంటి, గురువులు మీకు అందజేసేటటు వంటి ఆధ్యాత్మిక విద్య,
- -- మిమ్మల్ని రోగ రహితమైన, వృద్ధాప్య రహితమైన, మృత్యు రహితమైన జీవితం వైపుకు తీసుకెళుతుంది.
- ☝ చాలా స్పష్టంగా, ఓపెన్‌గా చెప్తున్నాను,
- -- రాబోయేటటువంటి నాలుగైదు సంవత్సరాలలో భారతదేశంలో కొన్ని సంస్థలు నేర్పించేటటువంటి విద్య మూడు ఫలితాలను ఇవ్వబోతోంది.

① రోగరహితమైనటువంటి జీవితము,
② వృద్ధాప్యరహితమైనటువంటి జీవితం,
③ మృత్యురహితమైనటువంటి జీవితం.

*ఈ మూడూ చాలా జాగ్రత్తగా అర్థమైందా మీకు?*

మనిషి పుడతాడు, పుట్టాక ఇంక వాడికి రోగాలు రావు. పుడతాడు, పుట్టాక వాడికి ముసలితనం రాదు. పుడతాడు, వాడికి చావు రాదు. వాడు శరీరాన్ని వదిలేసుకోవటం అనేది చావు అన్పించదుకదా! కావాలనుకుంటే వెళ్ళిపోతాడు.

ఇది అంతా కూడా సుమారు 2,500 సంవత్సరాల క్రిందట ఒక వ్యక్తి చాలా బాధతో ఈ సంఘటనని చూశాడు.

*ఏ సంఘటనని?*

- ❀ రోగము ఉన్న ఒక వ్యక్తిని చూశాడు.
- -- ముసలివాడుగా ఉన్న ఒక వ్యక్తిని చూశాడు.
- -- చనిపోయిన ఒక వ్యక్తిని చూశాడు.

ఎవరి గురించి చెప్తున్నానో అర్థమైంది కదా! బుద్ధుడు.

గౌతమ బుద్ధుడు సిద్ధార్థుడు అనే పేరుతో పుట్టినప్పుడు, తండ్రికి కొంత మంది జ్యోతిశ్శాస్త్రవేత్తలు ఏం చెప్పారు అంటే, వీడు అయితే చక్రవర్తి అవుతాడు. చక్రవర్తి అవకపోతే మహాయోగి అవుతాడు. ఇంక నీ పెంపకంలో ఉంటుంది అన్నాడు.

*చాలా జాగ్రత్తగా గుర్తుంచుకోండి,*

ఆ కాలం నాడు కూడా పెంపకానికి చాలా విలువ ఉంది.

- ❀ ఈనాడు తల్లితండ్రులం అయితే అయిపోతున్నాం తప్ప, మనకి పెంపకం చేతకావటం లేదు.

* కచ్చితంగా మన పిల్లలు గాలికి, ధూళి కే పెరుగుతున్నారు తప్ప, మన పెంపకం వల్ల కాదు.

మీకు కోపం వస్తే రావచ్చుగాక!

కానీ ఒక గురువు అనే వ్యక్తి, చేసిన తప్పులను, జరుగుతోన్న తప్పులను ఎత్తి చూపించకపోతే, వాడు గురువు కానేకాడు. గురువు మార్కులు వెయ్యాలి.

తను పాఠం చెప్పిన పిల్లవాళ్ళకే ఒక డికి 90 మార్కులు వేస్తాడు, ఒకడికి సున్నా మార్కులు వేస్తాడు. ఒకే క్లాసు పిల్లలు కదా!

మరి నేనే పాఠం చెప్పానని వాడికి 100 కి 100 మార్కులు ఇచ్చేయమంటున్నారు ఈ కాలంలో. కుదరదది. చాలా జాగ్రత్తగా అర్థం చేసుకోండి.

కూర్చోండమ్మా. తిరగొద్దు! మీరు తిర గటం వల్ల చెప్పే విషయాలు వినరు. మీరు కూర్చుని వినండి. చెప్పిన విషయమే ఆచరిం చని మీరు ఈ జ్ఞానాన్ని ఏం ఉపయోగించు కుంటారో, నాకు డౌటే.

మీ జీవితాన్ని మార్చేసేటటువంటి విషయాలు చెప్తూవుంటే నేను హరికథ చెప్తు న్నాను అనుకుంటున్నారా మీరు? ఈ పరి స్థితి వల్లే భారతదేశం ఇలా తగలడింది.

కోపంతో చెప్పటంలేదు. నేను చెప్తో న్నది ఏమిటో మీకు అర్థమవుతోందా?

* రోగరహితమైన, వృద్ధాప్యరహితమైన, మృత్యురహితమైన జీవితానికి ఈ యజ్ఞంలో పునాది వెయ్యబోతున్నాను.

మీ పూర్వజన్మ సుకృతం వల్ల మీరు వచ్చారు. మీ పూర్వజన్మ ప్రారబ్ధం వల్ల దాన్ని పట్టుకోలేకపోతున్నారు. రెండూ అంతే!

అదృష్టవంతుడైన స్టూడెంటు ర్యాంక్ తెచ్చుకుని ఇంజనీరింగ్‌లో జాయినవుతాడు. అది అదృష్టమే. దురదృష్టం ఏమిటి? తిండి సరిపడలేదనో, వాతావరణంలో ఇమడలేక పోతున్నామనో చెప్పి ఇంటికి వచ్చేస్తాడు.

కొంచెం ఆ సీరియస్‌నెస్ అర్థం చేసు కోండి. బుద్ధుడు గురించి చెప్తున్నాను. కాల చక్రం తరవాత ఇక్కడ ఈ యజ్ఞం ఎందుకు పెట్టారో చెప్తున్నాను.

మీరు అవకాశాన్ని కోల్పోతున్నారు. నాలుగే నాలుగు సంవత్సరాలు ఉంది.

మొట్టమొదటిది నేను మీకు ఓపెన్ గా ఛాలెంజ్ చేసి చెప్తున్నాను, మీలో ఎవడైనా నేను చెప్పే ఈ క్లాసులు తరవాత కంటిన్యూ చేసుకుంటే కోటీశ్వరులు అవుతారు. చాలా చోట్ల ఆల్‌రెడీ ఆ క్లాసెస్ పెట్టేశాను. అంచేత అది అయిపోయింది. ఎకానిమిక్ యాంగిల్ మీకు చెప్పేశాను. ఇంక మీ ఇష్టం అది.

* మన కార్యకర్తల్ని తరవాత అడిగి మీరు ఆ మహాలక్ష్మి సాధన, ఆ గాయత్రీ

మంత్ర సాధన ఎలా చేసుకుంటారు అన్నది మీ యొక్క ఇష్టం అది.

అంచేత మార్గం కూడా నేను చెప్పేశాను. కానీ చెప్పింది వింటే అవరు.

**విన్నాక ఏం చేయాలి?**

- ❀ మీరు ఇక్కడ ఒక సంస్థగా ఏర్పడి ఆ సాధనలు చేసుకుంటూ ఉంటే,
- -- కచ్చితంగా మీరూ నేనూ కలిసి హిమాలయాల్లో ఉన్న ఆ గురువులు అందజేస్తోన్న ఆ శక్తిధారల్ని ఉపయోగించుకుని మనం ఎదగటమే కాకుండా, మనతో పాటు దేశాన్ని కూడా పైకి ఎత్తగలము.

అంచేత బుద్ధుడ్ని పెంచుతోన్న ఆ మహారాజు వీడు మహాయోగి అయితే ఎట్టా, మహాచక్రవర్తి అవ్వాలి అని ఏ కష్టమూ, ఏ బాధా తెలియకుండా పెంచాడు. వాడు చేసిన తప్పు అదేనేమో అన్పిస్తుంది నాకు.

**ఎంచేతంటే,**

ఇష్టం వచ్చినట్టు పెరుగుతున్నాం. ముసలివాళ్ళని చూస్తున్నాం, చనిపోతున్న వాళ్ళని చూస్తున్నాం, రోగం వచ్చిన వాళ్ళని చూస్తున్నాం. మనకేం అవటం లేదు. "ఆ, చావక ఏం చేస్తాడ్లే!"

**కానీ ఆ పెంపకంలో చేసిన తప్పు ఏమిటో తెలుసా?**

మారిపోతాడేమో అని వాడికి బాధ అంటే ఏమిటో తెలియకుండా చేశాడు. 16 ఏళ్ళు వయస్సు వచ్చాక గబుక్కుని బయటకి వస్తే, మొట్ట మొదటిసారి ఒక రోగిని చూశాడు. షాక్. చిన్నప్పటి నుంచి రోగాలు చూస్తూవుంటే గొడవ ఉండేదికాదు. కదా!

షాక్ తిన్నాడు. షాక్ తిని మొదటి ప్రశ్న ఏం వేశాడో తెలుసా అతని సారధితో, "నాకు కూడా రోగం వస్తుందా?" "ఎందుకు రాదయ్యా, కచ్చితంగా వస్తుంది" అన్నాడు.

రెండవది ఏం చూశాడు ఆ రోజు? ఒకేసారి షాక్ మీద షాక్ అన్నమాట. ఒక ముసలాడ్ని చూశాడు. "వీడెవడు?" అన్నాడు. "వీడెవడు ఏమిటి, రేపు నువ్వూ ముసలాడివి అవుతావు." రెండవ షాక్.

ఇంకా కొంచెం దూరం వెళ్ళాక ఒక శవాన్ని చూశాడు "వీడెవడు?" అన్నాడు. "వీడెవడు కాదు, వీడు పోయాడు, అక్కడ వాడి శరీరం ఉంది."

"నేనూ చనిపోతానా?"

అప్పుడు నుంచి బుద్ధుడు వెతకటం మొదలెట్టాడు.

**దేనికి?**

రోగరహితమైన, వృద్ధాప్యరహితమైన, మృత్యురహితమైన జీవితానికి.

- శ్రీ కచ్చితంగా ఒక డేట్ చెప్తున్నాను. మీరు రిఫర్ చేసుకోండి.

✾ 24 నవంబరు 1926 వ సంవత్సరంలో భూమి మీద అమృతత్వము దిగినది.

ఈ డేటు ప్రపంచంలో ఏ ఆధ్యాత్మిక సంస్థల్ని అడిగినా వాళ్ళు చెప్తారు.

✾ అంటే మనిషి ఆ విద్య కనుక నేర్చుకుంటే, వాడు చావడు.

"మరి ఆ విద్య ఎక్కడుంది మాస్టారు?"

ఇంత వరకూ చెప్పానుకదా!
దాని తరవాత వెతుక్కోండి.

✾ కనీసం మీకు ఇంత వరకూ అర్థమయిందికదా!

-- ప్రపంచంలో చావు లేకుండా జీవించటం సంభవమే!

***ఏ రోజు అది సంభవం అయింది?***

24 నవంబరు 1926 వ తారీఖున.

✾ కచ్చితముగా దానికి కొన్ని గంటల ముందు సత్యసాయి అవతరణ జరిగినది. 23 నవంబరు 1926.

✾ ఒక విశేష కారణం వల్ల ఆంధ్రప్రదేశ్ ఈ విద్యావిధానంలో చాలా ప్రముఖమైన పాత్ర పోషించబోతున్నది.

అందుకు హిమాలయాలలోంచి ఈ రోగరహిత, వృద్ధాప్యరహిత, మృత్యురహిత జీవితాన్ని ప్రతిపాదించినటువంటి బుద్ధుడు యొక్క అంశము (దలైలామా) తో ఇక్కడ 2006 కాలచక్రాన్ని మార్చివేసేటటువంటి అద్భుతమైనటువంటి ప్రక్రియ జరిగినది.

ఇది ఎవడికీ తెలియదు.

కానీ నేను పనికట్టుకుని చెప్తున్నాను.

చాలా మంది నా స్నేహితులకి నేను ఉన్నటువంటి పరిస్థితులలో నేను ఇలా తిరగటం వాళ్ళకి ఇష్టం లేదు.

***కానీ నేను ఒకటే అన్నాను,***

నేను ఏమౌతాను? ఇంపార్టెన్ట్ కాదు. నా ఆరోగ్యం ఏమౌతుంది? ఇంపార్టెన్ట్ కాదు. ఆంధ్రాలో పుట్టి, తెలుగు మాట్లాడగలిగిన నేను, తెలుగు వాళ్ళకి తెలుగు భాషలో ఈ విషయాన్ని చెప్తాను.

వింటారా, వినరా?
నాకు తెలియదు.

ఆ కాలచక్రపూజ అనేది 2006 లోనే ఎందుకు జరిగిందో కూడా చాలా మందికి తెలియదు.

***ఎందుకు జరిగినది అంటే,***

మీరు లెక్కపెట్టగలిగితే మన శరీరంలో కచ్చితంగా 206 ఎముకలు ఉంటాయి.

శరీరం ఏర్పడటానికి తల్లిగర్భంలో మొట్టమొదట వెన్నుపూస ఏర్పడుతుంది. ఆ వెన్నుపూస మీద, ఎముకల మీద మెల్లి మెల్లిగా ఈ శరీరం నిర్మించబడుతుంది.

విశ్వరూపములో శ్రీకృష్ణుడు ఒక ఫార్ములా చెప్తాడు. శతశోథ సహస్రశః

- 100 ని 1000 చేయగలిగితే విశ్వరూపం వచ్చేస్తుంది.

అంచేత ఒక నూతన మానవజాతికి రూపకల్పన చెయ్యాలి అంటే,

***206 ని ఏం చేశారు?***

2006 జరిగినది.

ఆ ఫార్ములా తెలిస్తే ఎందుకిక్కడికి వచ్చాడో అర్థమవుతుంది.

***ఎక్కడికి వచ్చాడు?***

అమరావతికి వచ్చాడు.

- అమరావతి అంటే మృత్యురహితమైన వ్యక్తులు ఉండేటటువంటి స్థలం.

  అవునా, కాదా?

- మహాత్ములు ఉత్తినే ఎన్నుకోరు, దానికి కారణం ఉంటుంది.

కానీ ఆ కారణం తెలిశాక కూడా ఉపయోగించుకోకపోతే, గురువుల తప్పు లేదు. కానీ చెప్పకపోతే, "ఏమండి, మీరు పెద్ద గురువులుకదా, మాకు చెప్పలేదేం?" అని మీరు అడొగొచ్చు. ఇప్పుడు మీరు అనలేరు.

అమరావతిలో ఆ మహాకాలచక్రం ఎందుకు జరిగినది అంటే, మహాకాలుడికి ఇంకొక పేరు ఏమిటి అంటే, శివుడు.

శివుడ్నే మహాకాలుడు అంటాం.

ఆ మహాకాలతత్త్వము ఒకప్పుడు ఉజ్జయినిలో ఉండేది. ఆ మహాకాలతత్వం యొక్క పెరుగుదల ఒక విశేష కారణము వల్ల అమరావతిలో ఆపివేయబడినది.

మీకు తెలుసా ఆ కథ? శివలింగం పెరుగుతూవుంటే ఒక మేకు కొట్టారు.

- ఆ మేకు మొన్న తీసేశారు.

***ఎక్కడ తీసేశారు?***

సూక్ష్మజగత్తులో జరిగింది మీకు ఎట్లా తెలుస్తుంది? అది ఏమైనా తెలుస్తుందా?

హార్ట్ ఆపరేషన్ అయి నాకు మొన్న రెండు స్టెన్ట్‌లు పెట్టారు. చూపించండి మాస్టారు అంటే నేను ఎక్కడ చూపిస్తాను? కానీ లోపల రెండు స్టెన్ట్‌లు ఉన్నాయి.

- అలాగే మొన్న జరిగినటువంటి ఆ అద్భుతమైనటువంటి కార్యక్రమంలో మహాకాలుడి యొక్క ఆ లిమిటేషన్ తీసివేయబడింది.

***కాలుడి లిమిటేషన్ ఏమిటి?***

<u>మృత్యువు</u>. కాలం వెళ్ళిపోతూ ఉంటే మృత్యువు వస్తుంది.

- కానీ మహాకాలుడి యొక్క అంక్షను తీసివేస్తే ఏం వస్తుంది?

  <u>మృత్యువు ఉండదు.</u>

☹ అది తెలిసిన తరవాత నాకు పెద్ద బాధ ఏం పట్టుకుంది అంటే,

-- అది అంతా జరిగిపోయింది, ఒక్క న్యూస్ పేపర్‌లో కూడా ఈ విషయాలు గురించి ప్రస్తావన లేదు.

ఇది రైటా, తప్పా? నాకు తెలియదు. అంచేత ఎవడైనా వచ్చి నేను చెప్పిన దానికి "ప్రూఫ్ ఏమిటి మాస్టారు?" అంటే, నువ్వు నీ పిల్లల్ని ప్రేమిస్తున్నావు అన్న దానికి ప్రూఫ్ ఏమిటి? ఇవ్వగలరా ప్రూఫ్? ప్రూఫ్ ఏం ఇవ్వలేరు. మీరు మీ పిల్లల్ని ప్రేమిస్తారు.

ఇది ప్రూఫ్‌కి సంబంధించింది కాదు, ఇది భావనలకి సంబంధించిన విషయం.

అంచేత ఈ విషయాన్ని అర్థం చేసుకున్న తరవాత నేను మా వాళ్ళని పిలిచి, నేను ఒక చిన్న కోరిక చెప్పాను.

ఎప్పుడూ ఒక యజ్ఞమూ అదీ వాళ్ళు పెడితే నేను రావటం తప్ప, నేను ఎప్పుడూ పెట్టమని చెప్పలేదు.

కానీ కాలచక్ర ప్రవర్తన జరిగిన 40 రోజుల లోపల తరవాత దాన్ని దింపుకోకపోతే అది గాలిలో కలిసిపోతుంది.

కానీ ముందు మా వాళ్ళకీ ఇది చెప్పలేదు. ఎందుకంటే, అది జరగవలసి ఉంటే జరుగుతుంది, మనుష్యులు కలిసి చేస్తారు. జరగవలసి లేదనుకోండి, జరగదు.

***కానీ ఈ పరిస్థితి ఏం చూపిస్తోంది?***

కచ్చితంగా ఆ మార్పు జరగబోతోంది. అందులో మీ పాత్రని నిర్ణయించుకోండి.

కానీ సుఖంగా మాత్రం ఉండదు. కబుర్లు చెప్పినట్టేం ఉండదు. దాన్ని మన సినిమాభాషలో చెప్పాలంటే, నేను మిమ్మల్ని విరగదీసేస్తాను. అంతేగా! అంత సులభంగా ఈ జ్ఞానం మీకేం వచ్చేయదు.

☺ కానీ ఈ జ్ఞానము పొందే అర్హతకి ఎవరైనా ఉన్నారు అంటే, గురువుల యొక్క దృష్టిలో మొట్టమొదట ఓటు వాళ్ళు వేసింది, ఆంధ్రులకే.

ఎందుకు వేశారో నాకు తెలియదు. ఓటు వేసింది మాత్రం వాళ్ళు, ఎన్నుకున్నది మాత్రం వాళ్ళు ఆంధ్రప్రదేశ్‌నే ఎన్నుకున్నారు.

ఆ ఎన్నుకోవటంలో, ఈ యజ్ఞములో మనము చేసే ఒక విశేషమైన ప్రక్రియలో కాలచక్రప్రవర్తనలో బుద్ధుడు అంశ అయిన దలైలామా, ఏ కాలచక్రం యొక్క పరిమితిని అమరావతిలో ఉన్న మహాకాలుడి నుంచి తీసివేశాడో, దాన్ని ఇక్కడే మనం నాటుకుందాం అన్నది నా కోరిక.

❃ బీజంలో అది నాటేసుకుంటాం. మీకు అది తెలియాల్సినటువంటి పనిలేదు.

ఎందుకంటే, ఈ ప్రక్రియ సూక్ష్మ జగత్తులో జరుగుతుంది.

యజ్ఞప్రక్రియ సూక్ష్మజగత్తుని మారుస్తుంది. ఎలా మారుస్తుంది? ఏం చేస్తుందో మనకి అనవసరం. టీవీ ఎలా పనిచేస్తుందో మనకి అవసరం లేదు. టీవీ ఆన్ చేస్తే ఏం వస్తుంది? లైవ్ ప్రోగ్రామ్ వచ్చేస్తుంది. కదా!

❋ అందువల్ల ఈ యజ్ఞము యొక్క ఇంపార్టెన్స్ మీకు 4 సంవత్సరాల తరవాత 2 రకాలుగా అర్థమవుతుంది.

**ఒకటేమిటి?**

ఆ మృత్యురహిత జీవితానికి పునాది వేసే వ్యక్తుల్లో మీరు కూడా ఉండవచ్చు.

**లేకపోతే మీరు కచ్చితంగా ఏమని చెప్పుకోవచ్చు?**

ఈ విధానానికి పునాది పడుతోన్నప్పుడు మేము ఉన్నాము. మా చేతులతో అప్పుడు యజ్ఞము చేశాము అని చాలా గొప్పగా మీ వాళ్ళకి చెప్పుకోవచ్చు.

రెండవ పాయింట్ అర్థమైందికదా! రోగరహిత, వృద్ధాప్యరహిత, మృత్యురహిత జీవితానికి, సంజీవనీ, ద వైబ్రెంట్ లైఫ్[1] అని ఒక సంస్థని స్థాపించాము. ఇది క్రొత్త సంస్థ మాత్రము కాదు. పేరు మార్చాను అంతే. దాన్ని మీరు అందరూ కూడా నేచర్ క్యూర్‌గా ఈ కాలంలో అర్థం చేసుకుంటున్నారు.

1 సంజీవనీ, ద వైబ్రెంట్ లైఫ్ సంస్థ వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :
శ్రీ ఎమ్. రత్నాకర్, 040 - 55273317
శ్రీమతి ఏ. శ్రీలక్ష్మి, 040 - 23326985

❋ డయాబెటిస్ ఉన్నవాళ్ళు, హార్ట్ ట్రబుల్ ఉన్న వాళ్ళు, కేన్సర్ ఉన్న వాళ్ళు మీరు ఈ రోజు నుంచి కనుక మీ జీవిత విధానాన్ని నేచర్ క్యూర్ వాళ్ళు చెప్పినట్టు మార్చుకుంటే తక్షణం మీరు ఇంగ్లీషు మందులు మానేయవచ్చు.

దీనికి గ్యారంటీ నాది.

అంచేత డయాబెటిస్ ఉన్నవాళ్ళకి, బీపీ ఉన్నవాళ్ళకి, కేన్సర్ ఉన్నవాళ్ళకి, నేను ఓపెన్‌గా, నా అనుభవంతో చెప్తున్నాను. నేను బయోకెమిస్ట్రీ ప్రొఫెసర్‌ని కూడా.

**బయోకెమిస్ట్రీ అంటే మీకు తెలుసా?**

రోగనివారణ మందుల్ని తయారు చేసే కంపెనీల వాళ్ళకి ఏది కరెక్టో, ఏది కరెక్ట్ కాదో మేం చెప్తాం. ఆ అథారిటీతో చెప్తున్నాను. మీరు కనుక నేచర్ క్యూర్ జీవిత విధానాన్ని ఉపయోగించుకుంటే, ఈ రోజు నుంచి తక్షణం మందులు మానేయవచ్చు.

నేచర్ క్యూర్ అదీ ఎక్కడుంది అని మళ్ళీ నన్ను అడక్కండి. ఈ చుట్టుప్రక్కల ఎక్కడో ఉంటారు. ఇవాళ కూడా ఇంగ్లాండు నుంచి వచ్చినాయన ఇక్కడకి రావటం నేను కాకతాళీయం అనుకోను.

**ఎందుకు చెప్తున్నానంటే,**

మీకు ఇదంతా కాకతాళీయం అన్పిస్తుంది. నేనేం అయనకి ఇన్విటేషన్ పంపిం

చలేదు. ఆయనేమీ నేను వస్తానని అనుకోలేదు. ఆయనకి నిన్ననే తెలిసిందిట. కానీ ఎలా కుదిరిందో అర్థమయిందా? దాన్నే యోగము అంటాం.

కానీ ఆ యోగాన్ని మీరు ఉపయోగించుకుంటారా, ఉపయోగించుకోరా? మరి మీ యోగం నాకు తెలియదు.

అంచేత రెండవది, విద్యావిధానంలో, రోగనివారణే కాకుండా మీరు ఒక విశేషమైన ఆహారాన్ని తీసుకుంటే, అమెరికన్ డాక్టర్సు, వాళ్ళు ఏమని ప్రూవ్ చేశారో తెలుసా? మీరు అందరూ కూడా కచ్చితంగా 250 సంవత్సరాలు బ్రతుకుతారు.

*మినిమమ్ ఆయుఃప్రమాణం ఎంతుండాలి?*

250 సంవత్సరాలని అమెరికా డాక్టర్స్ ప్రూవ్ చేశారు.

"మరి ఎందుకు బ్రతకలేకపోతున్నామండి?"

నీకు ఆలోచించటము చేతకాదు, ఆహారం తీసుకోవటం చేతకాదు.

- సవ్యమైనటువంటి ఆహారం తీసుకుని సవ్యంగా ఆలోచించటం కనుక నేర్చుకుంటే, ఆ జీవిత విధానం ఎప్పుడు మొదలెట్టినా నువ్వు 250 సంవత్సరాలు కచ్చితంగా బ్రతుకుతావు.

కోమాలో ఉన్నటువంటి వ్యక్తులు మీద వాళ్ళు ప్రయోగం చేశారు. కోమాలోంచి బయటకి వచ్చి జీవిస్తున్నారు. కానీ మీరు ఆహారాన్ని మార్చుకోవాలి, జీవిత విధానాన్ని మార్చుకోవాలి.

- ఆహారాన్ని మార్చుకుంటూ, ఆరోగ్యవంతులు కరెక్ట్‌గా జీవించటం మొదలెడితే కచ్చితంగా మీరు, మృత్యురహితమైన జీవితం ప్రస్తుతం నేను గ్యారంటీ ఇవ్వలేనుకాను, 250 సంవత్సరాలు జీవితం మాత్రం గ్యారంటీ ఇవ్వవచ్చు అని శాస్త్రజ్ఞులు చెప్తున్నారు.

ఇంక 250 సంవత్సరాలు బ్రతికాక, ఇంక ఎంతైనా బ్రతకొచ్చు అని అర్థమైపోతోందికదా మీకు.

అంచేత మొదటి మార్పు ఆర్థికంగా వస్తుంది. రెండవ మార్పు విద్యావిధానంలో ఈ రకమైనటువంటి మార్పులు వస్తాయి.

మనిషికి రోగాలు రావు!
మనిషి ముసలాడు అవ్వడు!!
మనిషి చావడు!!!

ప్లస్ వీడు ఎప్పుడు చచ్చిపోతాడా అని ప్రక్కవాళ్ళు అనుకోరు. ఇప్పుడు అదో ప్రోబ్లమ్ కూడా ఉందికదా! కొంచెం ఎక్కువ కాలం బ్రతికితే, "వీడు ఎప్పుడు పోతాడురా బాబూ!" ఎందుకంటే, వాడికి సేవ చేయలేక.

కానీ వాడే ఇతరులకి సేవ చేసే ఉత్సాహంతో ఉన్నాడనుకోండి, పోవాలని ఎవరూ

అనుకోరుగా! ఆ భావం అర్థమవుతోందా? అంచేత అదీ ఆర్థికరంగలో మార్పు, విద్యా విధానంలో మార్పు.

అన్నిటికంటే చాలా గొప్ప మార్పు, నా ఆశ, నా కోరిక ఏమిటి అంటే,

☺ ఆ మార్పు నా వాళ్ళ ద్వారా వస్తుందని.

**ఏమిటి ఆ మార్పు?**

ఆధ్యాత్మిక రంగంలో మార్పు.

మూడు శక్తులు గురించి ఆధ్యాత్మిక రంగంలో మనం చెప్పుకుంటాం. సూర్య, చంద్ర, అగ్నిలోచన. సూర్యవిద్య, చంద్ర విద్య, అగ్నివిద్య.

ఇక్కడ నా కోరిక ఏమిటో అర్థమయిందా? మామూలు యజ్ఞం కాదిది.

దలైలామా అనేటటువంటి బుద్ధుడు అంశతో జన్మించినటువంటి ఒక మహావ్యక్తి **అమరావతికి కాలచక్రాన్ని** నిర్మించటానికి పనికట్టుకుని వచ్చాడు. ఆయన్ని మీరేం ఆహ్వానించలేదు. దలైలామా అంటే హిమాలయాల నుంచి వచ్చిన వాడేగా!

ఆయన అమరావతిలో ఆ కాల చక్రాన్ని దింపితే, నా కోరిక ఏమిటి, నా వాళ్ళు కచ్చితంగా ఈ పని చేస్తారు అని నమ్మకం ఏమిటంటే, ఈ సమావేశం. మీరు అందరూ వచ్చి ఇంత ఆర్తితో వినటం అనేది కచ్చితంగా మీ పూర్వ జన్మ సుకృతమే.

ఈ మూడు విద్యలూ కూడా మీకు గ్యారంటీగా వస్తాయి. నేర్చుకుంటే.

**ఏమిటి ఆ విద్యలు?**

మొట్టమొదటిది సూర్యుడు యొక్క శక్తిని ఎలా ఉపయోగించుకోవాలి?

- సూర్యుడు యొక్క శక్తిని గాయత్రీ మంత్రంతో ఉపయోగించుకుంటాం.
- సూర్యుడు యొక్క శక్తిని ఉపయోగించుకున్నటువంటి పొలిటీషియన్సే రామరాజ్యాన్ని స్థాపించగలరు.

రాముడు సూర్యవంశానికి చెందినవాడు.

అందువల్ల రామాయణంలో ఉన్న ఆ సూర్యశక్తిని అర్థం చేసుకునే యువకులు మీలో ఎవరైనా ఉన్నా, పొలిటికల్ రంగంలో ఇంట్రస్ట్ ఉన్న వాళ్ళు ఎవరైనా ఉన్నా, కాస్త రామాయణాన్ని ఈ దృష్టికోణంతో చదవండి.

ఈ దృష్టికోణంతో చెప్పే క్లాస్ నేను ఈ ఉగాదినాడు నుంచే స్టార్ట్ చేస్తున్నాను.

**ఎందుకు ఉగాది నుంచి?**

అక్కడ నుంచి 9 రోజుల్లో రామ నవమి వస్తుంది కనుక.

అసలు ఆ కాలచక్రం కూడా ఎలా తిరుగుతోందో చూడండి. నేను ఇది చెప్తున్నాను, ఇది అయిపోగానే రామనవమి వస్తోంది. కాలము అనుకూలంగా వీస్తోంది.

☝ పొలిటీషియన్స్, రాజనైతిక మహత్వా కాంక్ష ఉన్నవాళ్ళు ఎవరైనా ఉంటే, దయచేసి ఈ మాటలు వినండి, అందరికీ చెప్పండి.

-- రామాయణాన్ని చదివి మీరు సూర్య వంశాన్ని స్థాపించండి.
కచ్చితంగా రామరాజ్యం వస్తుంది.

☝ నిజంగా దేశసేవకి, మనుష్యుల జీవిత విధానాన్ని పెంపొందించటానికి మేము రాజనైతికతలోకి వచ్చాం తప్ప, మా స్వార్థముతో రాలేదు అనే యువత ఉంటే, రండి! రామాయణము రామ రాజ్య స్థాపనకి నాందిగా ఎలా ఉంటుందో చెప్తాను.

ఆధ్యాత్మిక రంగంలో వచ్చేటటు వంటి మొదటి మార్పు, రామాయణము యొక్క ఈ వైజ్ఞానికత.

దీని తరవాత ఆలోచనా విధానంలో మార్పు రావాలి. ఆలోచనలు చంద్రమా మనసోజాతః అని పురుషసూక్తంలో చెప్తాడు.

✻ మీ ఆలోచనలు చంద్రుడి మీద ఆధార పడి ఉంటాయి.

చంద్రుడి మీద ఆధారపడినటువంటి జీవితము ఎలా ఉండాలి అనేటటువంటిది చంద్రవంశపు చరిత్ర. చంద్రవంశపు చరిత్ర అంటే మహాభారతము.

✻ మహాభారతాన్ని కనుక అలా చదివితే మనస్సుల్ని మార్చే యోగులు, ఆలో చనా విధానాన్ని మార్చేటటువంటి యోగులు తయారవుతారు.

ఆ క్లాసెస్ మొదలెట్టాను.

దాని తరవాత 3 వది, చాలా ముఖ్య మైనది ఏమిటి అంటే, యోగము. పతంజలి యోగసూత్రాలు, కుండలినీ జాగరణ.

ఆ కుండలినీ జాగరణకి సంబంధిం చిన విద్య, అగ్నివిద్యకి సంబంధించిన విద్య ఇవాళ మీరు చేసుకోబోతున్నారు.

మూడు విద్యలు, సూర్యుడు యొక్క విద్య, చంద్రుడు యొక్క విద్య, అగ్ని యొక్క విద్య మీరు నేర్చుకోబోతున్నారు.

✻ ఈ సూర్య చంద్ర అగ్నివిద్యల ద్వారానే ఒకప్పుడు భారతదేశము ప్రపంచానికి మకుటాయమానంగా వెలిగింది.

మనము సూర్య చంద్ర అగ్ని విద్యల్ని నాలుగు సంవత్సరాల్లో నేర్చేసుకోవచ్చు. ఇంజనీర్ అవ్వాలంటే ఎంత టైమ్ పడు తుంది? నాలుగేళ్ళు కదా! ఇక్కడా అంతే.

"మరి ఈ లెక్చర్సు, పాఠాలు అవీ ఎలా వస్తాయి మాస్టారు?"

మన కార్యకర్తలతో మీరు కాంటాక్ట్ లో ఉండి, వాళ్ళు చెప్తోన్నటువంటి సాధనలు

చేసుకుంటూ ఉండండి.

* మెల్లిగా మెల్లిగా ఈ సంవత్సరాంతం లోపల విశేషమైన సంస్థగా ఇవాళ మనము క్రిందకి దింపుకుంటోన్నటువంటి కాలచక్రం శక్తి ప్రభావముతో మనము ఎదుగుదాము.

-- మన ద్వారా ఆంధ్రప్రదేశ్‌ని లేపుతూ, భారతదేశాన్ని లేపుతూ, ప్రపంచానికి ఆదర్శవంతమైన ఒక దేశంగా మారుదాం.

ఇంక ఇవాళ కార్యక్రమానికి వద్దాం.

యజ్ఞప్రక్రియ అనేది పురాతన కాలం నుంచీ కూడా ఋషులు ఉపయోగించే టెక్నిక్. ఋషులు ఏ కోరిక తీర్చుకోవాలన్నా కూడా యజ్ఞప్రక్రియ చేసేవారు.

యజ్ఞప్రక్రియలో 2 జరుగుతూవుంటాయి. ఒకటి, వ్యక్తిగతంగా సంస్కారాలు.

రెండవది, సూక్ష్మజగత్తులో ఉన్న దేవతాశక్తులతో వాతావరణంలో మార్పు.

అంటే, వ్యక్తిగతంగా ఇంజనీరింగ్ చదువుతాడు. ఇంజనీరింగ్ చదివేక ఆ విద్య ప్రపంచానికి ఉపయోగిస్తాడు. ప్రపంచానికి ఉపయోగిస్తేనే, వాడు నేర్చుకున్నటువంటి విద్య వాడికి తిండి పెడుతుంది. అంతే తప్ప నేను ఇంజనీరింగ్ చదివాను కనుక, నేను బయటి వాళ్ళకి ఎవరికీ చెప్పనంటే?

సంస్కారము అనేటటువంటిది వ్యక్తిగతమైనటువంటి విద్య. యజ్ఞము అనేది ఇతరులకి ఉపయోగపడేది.

ఈ నామకరణ సంస్కారం యొక్క ముఖ్య ఉద్దేశ్యం ఏమిటి అంటే, ఈ బాబుని మనం అందరమూ కూడా ఆ పేరుతో పిలిచి, ఆ పేరులో ఉన్నటువంటి శక్తి ద్వారా అతను ప్రోది చెందాలి అని. అంచేత ఈ యజ్ఞీయ వాతావరణంలో ఈ బాబుకి మనం పెడుతోన్నటువంటి పేరు ఏమిటి?

శ్రీజ్యోతిరాదిత్య

అక్కడా మళ్ళా మూడు ఉన్నాయి.

శ్రీ అనేటటువంటిది చంద్రవిద్య.
జ్యోతి అనేటటువంటిది అగ్నివిద్య,
ఆదిత్య అనేటటువంటిది సూర్యవిద్య.

చెప్పింది ఎలాగ ఒడిలోకి దిగిందో మీకు అర్థమయితే, కాలచక్రం ఎఫెక్ట్ ఏమిటో అర్థమవుతుంది.

ఇప్పుడు నామకరణ సంస్కారం వాళ్ళు చేయిస్తారని నేనేం అనుకోలేదు. వచ్చాక బాబూ ఏం పేరు పెడతారు అన్నాను. అంచేత ఎఫెక్ట్ అర్థం చేసుకోండి. సరే, ఇంక యజ్ఞ కార్యక్రమం మొదలెడదాం.

స్వస్తి.


# కార్యరంగంలో ఉన్న దైవీ శక్తులు

(పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్య వ్రాసిన "సూక్ష్మీకరణ సాధన" పుస్తకం నుండి)

భగవంతుడు అనేక దైవీ ఘటకముల సముచ్ఛయము. అనేక కెరటాలు కలిసి సముద్రమవుతుంది.

❀ అనాచారము ప్రబలియున్న ఈ కాలంలో దైవీశక్తుల ఒక పెద్ద సమూహము కార్యరంగములోనికి దిగింది.

ఈ సముదాయములోని భాగమే నేను.




❀ వినాశనము చేసే ఆసురీ శక్తికంటే దైవ శక్తి బలిష్టమైనది. అది సకాలంలో కార్యరంగములోకి దిగి పాడైన దాన్ని సవరిస్తుంది.

సనాతన కాలంలో ఇలాంటి సంఘటనలు జరిగాయి. ఇప్పుడు కూడా అదే జరుగబోతోంది. అద్భుతమైన గొప్ప పరివర్తన తీసుకురావటానికి దేవశక్తుల ఒక పూర్తి శృంఖల కార్యక్షేత్రములో పనిచేస్తోంది. వారి గతి విధుల ప్రభావాన్ని త్వరలోనే మనము అనుభవించగలుగుతాము.

విత్తనము నాటటానికి, అది ఫలించటానికి కాలము పడుతుంది. మనిషి చేసిన మంచి, చెడు ఫలితాలు కూడా కొంత టైము తీసుకుంటాయి. ఈ మధ్యకాలంలో అందరికీ ఏ పని చేస్తే ఎటువంటి పరిణామము వస్తుందో తెలుస్తుంది. ఈ శిక్షణ మనిషికి చాలా ఉపయోగపడుతుంది.

అనాయాసంగానే అన్ని పనులు జరిగిపోయి, కర్మ యొక్క పరిణతిని గంభీరంగా అనుభవించే వీలు లేకపోతే ఈ ప్రపంచము అనుభవ శూన్యమైపోతుంది.

నేటి విపత్కర పరిస్థితులు వాటి చరమోత్కృష్ట స్థితిని పొందాయి. మనిషి తమ తప్పులను తెలుసుకుంటున్నాడు.

❀ ఈ అనుభవం వచ్చింది కనుకనే మహా వినాశనాన్ని ఆపటానికి దైవీశక్తులు తమ పాత్రను వహిస్తున్నాయి.

-- ఇంతకు ముందే ఈ ప్రయత్నాలు చేసి ఉంటే మనిషి ఇప్పటి వరకు నేర్చుకున్నది, ఇక భవిష్యత్తులో నేర్చుకోబోయేది ఏదీ ఉండేది కాదు.

సమయము ఉండగానే దైవీశక్తులు తమ రక్షణ కార్యక్రమాలను చేతిలోకి తీసుకున్నాయి అని మనము స్పష్టంగా గమనించవచ్చును

ప్రతీ పనికి ఒక కాలము ఉంటుంది. నిర్ధారిత కాలములో పూర్తి అయిన పనికి ప్రాముఖ్యత ఉంటుంది. ఉపయోగము ఉంటుంది. సమయము కంటే ముందు చేస్తే దాని అందము పోతుంది.

పిల్లవాడు ఒక రోజు పెద్దవాడవుతాడు. పెద్ద అయిన తరవాత అతనికి పెళ్ళి కూడా అవుతుంది. అందువల్ల పిల్లవాడి వివాహం గురించి చర్చించుకుంటే తప్పు లేదు. కానీ ఆ పని ఇప్పుడే చేసేస్తే అది అనుపయుక్తం అవటమే కాకుండా బాల్య వివాహం చేశాం అనే నింద కూడా వస్తుంది.

దైవీశక్తులు పరిస్థితిని నివారించగలిగే సామర్థ్యం కలిగియుంటే ముందే ఎందుకు అడ్డుకోలేదన్న ప్రశ్నవేస్తూవుంటారు. ఇన్ని కష్టములు అనుభవించిన తరవాతే ఎందుకు మేలుకుంటాయి?

**దీనికి జవాబు ఏమిటంటే,**

❀ ప్రతీ ఘటనాక్రమము మనిషికి ఏదో ఒకటి నేర్చుకోవటానికి ఉపయోగపడుతుంది.

-- ఎలాంటి మార్గము మీద నడిస్తే ఎలాంటి పరిణామం ఎదుర్కొన వలసి వస్తుందో చూసి, అనుభవించినప్పుడు మనిషి ఎక్కువ నేర్చుకుంటాడు.

❀ అందువల్ల సామాన్య జనులు తమ సామర్థ్యాలను పూర్తిగా ఖర్చుపెట్టిన తరవాతే దైవీశక్తులు జోక్యం చేసుకోవటం జరుగుతుంది.

-- అన్ని కోణాలు నుంచి పరిస్థితి చేయి దాటినప్పుడు భగవంతుడు కలుగజేసుకుంటాడు.

ఈ రోజులలో నిర్మాణాత్మక ప్రక్రియ పరోక్ష జగత్తులో జరుగుతోంది. సమయము వచ్చినప్పుడు సామాన్య జనులు కూడా దాని ప్రత్యక్ష రూపాన్ని చూడగలుగుతారు.

❀ ❀ ❀

# నిత్యజీవితంలో తులసి

(పండిత శ్రీరామశర్మ ఆచార్య వ్రాసిన "నిత్యజీవితంలో తులసి" పుస్తకం నుండి)

## జ్వర చికిత్సలు

1. పడిసెము వలన జ్వరం వచ్చినప్పుడు తులసి ఆకుల రసాన్ని సేవించాలి.
2. మలేరియాకు 55 గ్రా. తులసి ఆకులు, 28 గ్రా. మిరియాలు మెత్తగా నూరి మాత్రలుగా చేసి 3 గంటలకు ఒకసారి 2 మాత్రలు చొ॥న నీటితో సేవించాలి.
3. తులసి ఆకులు 11, మిరియాలు 3 గ్రా., వాము 3 గ్రాములు నూరి నీళ్ళతో కలిపి శుభ్రమైన మట్టి పాత్రలో ఆ మిశ్రమాన్ని పోసి వేడి చేసి దాని ఆవిరిని రోగి శరీరానికి తగలనివ్వాలి. ఆ మిశ్రమం ఉడుకుతూ ఉండగా అందులో సైంధవ లవణాన్ని కలిపి త్రాగవచ్చును. దీని వలన అన్ని రకాల జ్వరాలు నయమవుతాయి.
4. మంద జ్వరాలకు పుదీన, తులసి ఆకుల రసం ఒకొక్కటి 10 గ్రా. తీసుకొని దానికి 5 గ్రా. పటిక బెల్లం కలిపి సేవించాలి.
5. శీత జ్వరాలకు తులసి ఆకులు, పుదీనా, అల్లం, 5 గ్రా. చొప్పున తీసుకొని కషాయం చేసి త్రాగాలి.
6. విష జ్వరాలకు తులసి ఆకులు, నల్ల ములగాకులు కలిపి నూరి ఆ చూర్ణాన్ని గోరు వెచ్చని నీటితో సేవించాలి.
7. మందజ్వరాలకు 5 గ్రా. తులసి ఆకులు, నల్లద్రాక్ష 2.5 గ్రా, మిరియాలు 1.5 గ్రా, పుదీనా 1.5 గ్రా. తీసుకొని మెత్తగా నూరి వడగట్టి పటికబెల్లం కలిపి సేవించాలి.
8. 10 గ్రా. తులసి ఆకుల రసాన్ని సేవిస్తే పురాతన విష జ్వరాలు నయమౌతాయి.
9. తులసి ఆకులు, పొద్దుతిరుగుడు ఆకులు నీళ్ళతో నూరి వడకట్టి త్రాగితే అన్ని రకాల జ్వరాలు నయమవుతాయి.
10. రెండు చిన్న పిప్పళ్ళు నూరి, తులసి ఆకు రసం, తేనె కలిపి సేవిస్తే దీర్ఘకాలిక జ్వరం నయమవుతుంది.
11. కొద్ది తులసి ఆకుల కషాయంలో పాలు, పట్టిక బెల్లం వేసి త్రాగితే సామాన్య పడిసెం నయమౌతుంది. బజార్లో అమ్మే టీ కంటే ఈ కషాయం చాలా శ్రేష్టం.

***

# మాస్టరుగారి ఆడియో సీడీలు

2004 గురుపూర్ణిమ నుండి ఇప్పటి వరకు మాస్టరుగారు ఇచ్చిన సుమారు 360 ఉపన్యాసాలను శ్రీ సుమాపటేల్ దంపతులు 16 ఆడియో సీడీలుగా అందిస్తున్నారు. వాటి వివరాలను దిగువ ఇస్తున్నాను. ఒకొక్క సీడీ వెల : రూ. 50.00. (కొరియర్ చార్జీలు అదనం).

మాస్టరుగారి ఉపన్యాసాలను సీడీలుగా అందించటానికి శ్రీసుమాపటేల్ దంపతులు చేస్తున్న కృషికి వారికి అభినందనలను తెలియజేస్తూ, ఇక ముందు మాస్టరుగారు ఇవ్వబోయే ఉపన్యాసాలు, అలాగే గతంలో మాస్టరుగారు ఇచ్చిన సుమారు 1500 ఉపన్యాసాలను కూడా సీడీలుగా అందజేయటానికి అవసరమైన సహాయ, సహకారాలను పరిజనులు శ్రీసుమాపటేల్ దంపతులకు అందించవలసినదిగా కోరుతున్నాను.

సీడీల కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెం. : శ్రీ ఆర్. వి. పటేల్ 99490 88260
శ్రీమతి సుమ 92478 67073

**సీడీ నెం. 1** (19 ఉపన్యాసాలు)

29.6.04 నుండి 4.7.04 వరకు గురు పూర్ణిమ సందర్భముగా ఇచ్చిన ఉపన్యాసాలు

**సీడీ నెం. 2** (27 ఉపన్యాసాలు)

11.7.04 నుండి 9.8.04 వరకు గురుసత్తా గ్రూపింగ్స్, గురుసత్తా స్టడీస్, హైదరాబాద్‌లో లా ఆఫ్ కర్మ మీద ఇచ్చిన ఉపన్యాసాలు

**సీడీ నెం. 3** (26 ఉపన్యాసాలు)

21.8.04 నుండి 29.9.04 వరకు హైకోర్టులో ఇచ్చిన ఉ., మైండ్ ప్రోగ్రామింగ్, గురుసత్తా స్టడీస్, వాడరేవు ఆశ్రమంలో ఇచ్చిన ఉపన్యాసాలు

**సీడీ నెం. 4** (32 ఉపన్యాసాలు)

25.9.04 నుండి 22.10.04 వరకు వేటపాలెం ఆశ్రమం, భీమిలి శక్తిపీఠంలో ఇచ్చిన ఉపన్యాసాలు

**సీడీ నెం. 5** (11 ఉపన్యాసాలు)

29.10.04 నుండి 15.11.04 వరకు జిల్లెల్లమూడి ఆశ్రమం, గుంటూరు మహా యజ్ఞంలో ఇచ్చిన ఉపన్యాసాలు

**సీడీ నెం. 6 (16 ఉపన్యాసాలు)**

19.11.04 నుండి 28.11.04 వరకు ఒంగోలులో అరవిందో క్లాసుల్లోనూ, జిల్లెల్ల మూడి ఆశ్రమంలో ఇచ్చిన ఉపన్యాసాలు

**సీడీ నెం. 7 (14 ఉపన్యాసాలు)**

2.12.04 నుండి 6.12.04 వరకు సోలార్ సిస్టమ్, పతంజలి యోగా, యజ్ఞం, ఎవల్యూషన్, వీటిపై ఇచ్చిన ఉపన్యాసాలు

**సీడీ నెం. 8 (20 ఉపన్యాసాలు)**

23.12.04 నుండి 26.12.04 వరకు గురుసత్తా మహోత్సవం, వాడరేవు, వేట పాలెం ఆశ్రమాలలో ఇచ్చిన ఉపన్యాసాలు

**సీడీ నెం. 9 (8 ఉపన్యాసాలు)**

27.12.04 నుండి 1.1.05 వరకు జిల్లెల్లమూడి ఆశ్రమం, ఒంగోలు శంబళాలో ఇచ్చిన ఉపన్యాసాలు

**సీడీ నెం. 10 (13 ఉపన్యాసాలు)**

15.12.04 నుండి 21.12.04 వరకు ఒంగోలు గో సేవ, యర్రబాలెం గోసేవ సందర్భంగా ఇచ్చిన ఉపన్యాసాలు

**సీడీ నెం. 11 (18 ఉపన్యాసాలు)**

27.04.05 నుండి 5.5.05 వరకు రమణాశ్రమం, స్కంధాశ్రమం, శేషాద్రి, గాయత్రీ - కుండిలినీ - సావిత్రీ పుస్తకావిష్క రణ సందర్భంగా ఇచ్చిన ఉపన్యాసాలు

**సీడీ నెం. 12 (33 ఉపన్యాసాలు)**

9.9.05 నుండి 23.10.05 వరకు సమాధి యోగా క్లాసులు, భీమిలి, వైజాగ్ లలో ఇచ్చిన ఉపన్యాసాలు

**సీడీ నెం. 13 (32 ఉపన్యాసాలు)**

20.10.05 నుండి 12.11.05 వరకు గురుదేవుల ఉద్బోధన - జాగృత ఆత్మల బాధ్యత, సైన్స్ ఆఫ్ మెడిటేషన్ క్లాసులు, హైదరాబాద్ యజ్ఞాలలోని ఉపన్యాసాలు

**సీడీ నెం. 14 (24 ఉపన్యాసాలు)**

5.11.05 నుండి 4.12.05 వరకు భాగవత సప్తాహం, గుంటూరు, విజయవాడ, వాయిస్ ఆఫ్ సైలెన్స్ క్లాసుల ఉపన్యాసాలు

**సీడీ నెం. 15 (33 ఉపన్యాసాలు)**

7.12.05 నుండి 31.12.05 వరకు అమలాపురం, గుంటూరు ఆశ్రమం, హైదరా బాద్ శంబళాలో ఇచ్చిన ఉపన్యాసాలు

**సీడీ నెం. 16 (24 ఉపన్యాసాలు)**

26.12.05 నుండి 23.1.06 వరకు హైదరాబాద్‌లోని శంబలా, డైమండ్‌హిల్స్, సహారాలలో ఇచ్చిన ఉపన్యాసాలు

**మేధా** సంవత్సర చందా : రూ

పత్రిక అడ్రసు: ఎమ్. విజయా విశ్వనాథ్, ప్లాట్ నెం. 1, ఆంధ్రా బ్యాంక్ కాలనీ, మలక్‌పేట, హైదరాబాద్ - 36. ఫోన్ నెం. 55821954

RNI Regd No. 06225/99



# డా॥ ఎమ్. శ్రీరామకృష్ణగారి సాహిత్యం వివరాలు

| | | |
|---|---|---|
| 1. | అనుగ్రహ మాలామంత్రము | 35.00 |
| 2. | మాస్టర్ ఆర్.కె. లెటర్స్ - 2 భాగాలు | 135.00 |
| 3. | ఐశ్వర్యము యొక్క మానసికస్థితి | 150.00 |
| 4. | సీక్రెట్ డాక్ట్రిన్ ఉపన్యాసాలు | 400.00 |
| 5. | భగవద్గీత ఉపన్యాసాలు - 5 భాగాలు | 600.00 |
| 6. | ఆణిముత్యాలు - 1 (పై 5 భాగాల ముఖ్యాంశాలు) | 120.00 |
| 7. | సావిత్రి ఉపన్యాసాలు - 2 భాగాలు | 200.00 |
| 8. | గాయత్రీ - కుండలినీ - సావిత్రీ | 500.00 |
| 9. | శ్వాస ధ్యానము | 16.00 |
| 10. | వేదమయ జీవనం | 40.00 |
| 11. | భారతీయ జీవితవిధానం | 24.00 |
| 12. | ఈనాటి బానిస చదువులకి ప్రత్యామ్నాయం | 15.00 |
| 13. | ఋషుల వారసత్వాన్ని పొందండి | 20.00 |
| 14. | 2011 లోగా జరుగనున్న మూడు విప్లవాలు | 20.00 |
| 15. | చేతనత్వ విజ్ఞానపు సంకేతాలు - ఆయుధాలు | 16.00 |
| 16. | భారతీయ సంస్కృతి అందించే మూడు వరాలు | 12.00 |
| 17. | ఆహారాన్ని అమృతంగా మార్చండి | 16.00 |
| 18. | యోగవిద్యా రహస్యాలు - 2 భాగాలు | 30.00 |
| 19. | యూనివర్సల్ మైండ్ | 120.00 |
| 20. | అమృతత్వవిద్య | 110.00 |

(వి.పి.పి. ద్వారా రూ. 25.00 అదనం)

**ప్రతులకు :**

**పి. సీతారాముడు, 19-3-13, యర్రగోపువారి వీధి, సుంకర వద్దయ్యగారి రోడ్,**
**భీమవరం - 534 201. ఫోన్ నెం. : 08816 - 234615**